ఖరీఫ్ సాగుకు ఎరువులు సిద్ధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన వరి విత్తనాలు ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్.మాధవరావు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 1,94,609 ఎకరాలు విస్తీర్ణంలో వరి సాగు లక్ష్యం, వరి నారుమళ్ల లక్ష్యం 9210 ఎకరాలకుగాను ఈ రోజు వరకు 2952 ఎకరాలు నారు మళ్లు వేశారన్నారు. ఇప్పటివరకు నారు పోసిన విస్తీర్ణం సుమారుగా 30,000 ఎకరాల నాట్లు వేయుటకు సరిపోతుందన్నారు. ఈ నెల 20 నుండి నాట్లు వేయడం త్వరితగతిన జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ముఖ్యమయిన వరి రకములకు సంబంధించి జూన్ 1 నుంచి పంట కాలువలకు నీరు విడుదల చేసినట్టు తెలిపారు.

కూరగాయల ధరలకు సెగ

- ఎండలతో తగ్గిన దిగుబడి
- కూరగాయలకు పెరిగిన డిమాండ్
- ఆందోళనలో వినియోగదారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నగరంలోని ప్రధాన మార్కెట్లలో టమోటా కిలో రూ.60, బీర రూ.45, మిరపకాయలు కిలో రూ.40 నుంచి రూ.50 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. బహిరంగ మార్కెట్లో కిలో టమాటా రూ.50 పైమాటే. తప్పనిసరి పరిస్థితుల్లో చేసేది లేక కొనుగోలుదారులు తక్కువ మొత్తంలో కూరగాయలను తీసుకెళ్తున్నారు. కార్తీక మాసం లో ధరలు సాధారణంగా తెలిసిన విషయమే. ఉష్ణోగ్రతల కారణంగా దిగుబడులు తగ్గిపోవడంతో తాజాగా ధరల పెరిగినట్లు రైతులు చెబుతున్నారు. రూ.200 వెచ్చించినా కేజీ చొప్పున నాలుగు రకాల కూరగాయలే అందుబాటులో ఉంటున్నాయి.

ఉష్ణోగ్రతల పెరగడంతో ధరలు పైపైకి

గత 20 రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. సరాసరి 42 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ నమోదు అవుతోంది. జిల్లాలో వరి పంటలతో పాటు కూరగాయల సాగుపై అధిక శాతంగా రైతులు ఆధారపడి జీవి స్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17,500 ఎకరాల నుంచి 30,000 ఎకరాల వరకు సీజన్ ఆధారంగా కూరగాయల సాగు జరుగుతోంది. లాక్ డౌన్ కాలంలో నష్టాలు చవి చూడడంతో రైతులు 40 శాతం మంది ప్రత్యామ్నాయ పంటలు వేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడు, ఛత్తీస్‌గఢ్‌లో టమోటా సాగు పూర్తిగా పంట నష్టం జరిగింది. జిల్లాలో సాగు తగ్గిపోవడం, పక్క రాష్ట్రాల్లో పంట దెబ్బతినడంతో ఇప్పుడు టమోటాకు డిమాండ్ పెరిగింది. హోల్‌సేల్ మార్కెట్లో కిలో టమోటాకు రూ.40 లభిస్తోంది. చిల్లర వర్తకులు కిలో రూ.60 నుంచి రూ. 80 చొప్పున విక్రయిస్తున్నారు.

నెల రోజుల వ్యవధిలో పెరిగిన ధరలు

కూరగాయల ధరలు నెలరోజుల ముందున్నవాటికన్నా రెండింతలు పెరిగాయి. చిక్కుడు కిలో రూ.60కు లభించేది. రూ.120కు పెరిగింది. గోరు చిక్కుడు ధర కిలో రూ.25 నుంచి రూ.60, వంకాయ కిలో రూ.30 నుంచి రూ.50, కాకరకాయ కిలో రూ.35 నుంచి రూ.70, బెండకాయ కిలో రూ.30 నుంచి రూ.40, బీరకాయ కిలో రూ.40 నుంచి రూ.70, బీన్స్ కిలో రూ.40 నుంచి రూ.60, క్యాప్సికం రూ.40 నుంచి రూ.100, క్యాబేజీ పువ్వు రూ.20 నుంచి రూ.60, పుదీనా రూ.30 నుంచి రూ.80, కొత్తిమీర రూ.40 నుంచి రూ.120, పచ్చిమిర్చి రూ.40 నుంచి రూ.80కి పెరిగింది. ములక్కాడలు ఒక్కటి రూ.5 నుంచి రూ.10, క్యారెట్ రూ.50 నుంచి రూ.70కు పెరిగింది. బంగాళదుంపలు కిలో రూ.40 నుంచి రూ.80 చేరాయి. అల్లం కిలో రూ 250 నుంచి రూ. 400కు చేరింది. పెరిగిన ధరలు కొనుగోలుదారులకు చమటలు పట్టిస్తున్నాయి.

పెరిగిన రవాణా ఖర్చులు

దేశవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ ధరలు స్వల్పంగా తగ్గించినప్పటికీ రాష్ట్రంలో ఆ స్థాయిలో ఉపశమనం లభించలేదు. ఫలితంగా ఇంధన ధరలు కూడా కూరగాయల ధరలు పెరగడానికి ఇంకో కారణంగా వ్యాపారులు చెబుతున్నారు. స్థానికంగా దిగుబడులు తగ్గుముఖం పట్టడంతో ఇక్కడ వ్యాపారాలు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. లారీలు, ట్రక్కుల యజమానులు చార్జీలను పెంచారు. మరోవైపు సహజంగానే వాటి ధరలు పెరగడం మొదలయ్యింది. రవాణా చార్జీలు పెరగడంతో హోల్‌సేల్ వ్యాపారులు ఇష్టారీతిన ధరలు పెంచేస్తున్నారు. గడిచిన నెల రోజులుగా పెళ్లిళ్ల సీజన్ ప్రారం భమైంది. దీంతో కూరగాయలకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. ఈ నేపథ్యంలో క్యాటరింగ్, హోటల్ యాజ మాన్యాలు నాణ్యమైన దిగుబడులు అధిక ధరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని రైతు బజార్ల నుంచి సైతం నాణ్యమైన సరుకు హోల్‌సేల్ వ్యాపారులు పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు.

రైతు బజార్లలో నాణ్యత లేని కూరగాయలు

కుటుంబ పోషణ కోసం ఇంటి వద్దనే కర్రీ పాయింట్ నిర్వహిస్తున్నాము. గడిచిన నెల రోజుల్లో ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో రూ.15 చొప్పున కూరలు ఇచ్చేవాళ్లం ప్రస్తుతం రూ.10 ధర పెంచక తప్పడం లేదు. ఆ విధంగా విక్రయించినా గిట్టుబాటు కావడం లేదు. రైతు బజార్లో నాణ్యత లేని కూరగాయలు లభిస్తున్నాయి. హోల్‌సేల్ వ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి తిరిగి మార్కెట్లో విక్రయిస్తున్నారు.

వి.రేణుక, కర్రీ పాయింట్ నిర్వాహకులు, రాజమహేంద్రవరం.

కూరగాయల ధరలను నియంత్రించాలి

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటిలో నెలకు రూ.1500 వరకు ఖర్చు చేస్తున్నాం. నెల రోజుల క్రితం వరకు కూరగాయల కోసం వారానికి కేవలం రూ.400 నుంచి రూ.500 వరకు ఖర్చు చేస్తుండే వాళ్ళము. ప్రస్తుతం మాంసం ధరలతోపాటు కూరగాయలు పోటీ పడుతున్నాయి. ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

కె.రామలక్ష్మి, రాజమహేంద్రవరం కంబాల చెరువు

బాధితులకు ఎస్‌సి కమిషన్ చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తిరుమలాయపాలెంలో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఘటనలో గాయపడిన వారిని ఎస్‌సి కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ గురువారం పరామర్శించారు. రాజమహేంద్రవరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. అక్కడి నుంచి తిరుమలాయపాలెం చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహం తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎస్‌సి పేటకు వెళ్లి బాధితులను పరామర్శించారు. అక్కడ జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా విచారకరమన్నారు. అన్యాయం జరిగితే అక్కడ బాధితులకు రక్షణగా ఉండాల్సిన పోలీసు యంత్రాంగం అక్కడ అంబేద్కర్ విగ్రహం పెట్టారని అర్ధరాత్రి పూట ఆడవాళ్లపై దాడులు చేసి చీరలు లాగేసి నలుగురు ఆడవాళ్లను కాళ్ళు విరిగేలా కొట్టారన్నారు. వారు ఇప్పుడు నడవలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. పోలీసులు అర్ధరాత్రి మూడున్నర ప్రాంతంలో లైట్లు ఆర్పేసి రౌడీలు, గుండాల్లా దాడి చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. 144 సెక్షన్ ఊరంతా పెట్టాలిగానీ ఎస్‌సి పేటలోనే ఎందుకు పెట్టారని తహశీల్దారును ప్రశ్నించారు. పంచాయతీ స్థలంలో అంబేద్కర్ విగ్రహం తప్పుగా పెట్టి ఉంటే దానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అలా కాక అర్ధరాత్రి పోలీసు యంత్రాంగం మొత్తం ఎస్‌సిలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం ఏమిటన్నారు. ఇక్కడ కుల బహిష్కరణ చేశారన్నారు. పోలీసుల మీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. బాధితులకు ఎస్‌సి, ఎస్‌టి చట్టపరంగా రావాల్సినవన్నీ రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్

విద్యాభివృద్ధికి సిఎం జగన్ కృషి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గురువారం కొవ్వూరులోని మూర్తి రాజు స్కూల్లో నిర్వహించిన 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంస్థల్లో చదివి.. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి కొవ్వూరు నియోజకవర్గ స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం, మెడల్, సర్టిఫికెట్, మెమెంటోలను అందించారు. తల్లిదండ్రులను, స్కూల్ హెచ్ఎంలను మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని షేక్ మరియం సలేహ జగనన్న ప్రభుత్వంలో జరిగిన విద్యా సంస్కరణలపై ఇంగ్లీష్‌లో మాట్లాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. మంత్రి ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. జగనన్న విద్యా కానుక కింద ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటుబుక్కులను, బ్యాగులు, యూనిఫామ్ అందచేస్తున్నారన్నారు. అమ్మ ఒడి పథకం కింద చదువుకున్న విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు జమ చేస్తున్నారని తెలిపారు. జగనన్న నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా అభివద్ధి చేశారన్నారు. విద్యాభివద్ధి కోసం జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇలా అనేక సంస్కరణలతో విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న మార్పుల కారణంగా ఈ రోజున పిల్లలందరూ కూడా గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. పిల్లలు పౌష్ఠికాహారంతో ఆరోగ్యంగా, బలంగా ఉండాలనే సంకల్పంతో పౌష్టిక ఆహారం అందజేస్తున్నామన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న మంత్రి వనిత

సినిమా షూటింగ్‌లో సన్నివేశం

గోపాలపురంలో 'పుష్ప'

ప్రజాశక్తి-గోపాలపురం

అల్లు అర్జున్ హీరోగా, రష్మిక హీరోయిన్‌గా సుకుమార్ తెరకెక్కిస్తున్న పుష్ప-2 మూవీకి సంబంధించి పలు సన్నివేశాలను గోపాలపురం పరిసర ప్రాంతాల్లో గురువారం చిత్రీకరించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కెవివి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పుష్ప-2 మూవీకి సంబంధించి ఒక యూనిట్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. గోపాలపురం పరిసర ప్రాంతాల్లో మరొక యూనిట్ ఈ సినిమాకు సంబంధించి కొన్ని సన్నివేశాలు చిత్రకరిస్తున్నట్టు తెలిపారు. సుమారు ఒక నెలపాటు గోపాలపురం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుందని తెలిపారు. షూటింగ్ చూసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.

ఇళ్ల నిర్మాణాలపై మరింత దృష్టి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసే విధానంలో స్టేజ్ కన్వర్షన్‌పై మరింత దష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి వెలగపూడి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో జగనన్న సురక్ష, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, రీ సర్వే, భూసేకరణ, హౌసింగ్, స్పందన, ఉపాధి హామీ వేతనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యం సుస్థిర అభివద్ధి లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాల్సి ఉంటుందన్నారు. జగనన్న సురక్ష కింద ప్రతి ఒక్క ఇంటినీ సందర్శించాలి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జగనన్న సురక్షకు సంబంధించి వాలంటీర్ ప్రతి ఒక్క ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం కోసం మండల స్థాయిలో జూన్ 17న సమావేశం నిర్వహించి, జూన్ 23 నుంచి క్షేత్ర స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. సుస్థిర ఆరోగ్య లక్ష్యాలు చేరుకునే క్రమంలో తక్కువ బరువు, రక్తహీనత ఉండే పిల్లల కోసం, గర్భిణీ స్త్రీలకు చెంది సమగ్ర కార్యాచరణ మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 0-5 ఏళ్ల లోపు 82,431 పిల్లల్లో సాధారణ స్థితిలో 77,990 మంది, మధ్యస్థంగా ఉన్న వారు 3,284 మంది, తీవ్రత ఎక్కువగా ఉన్నవారు 739, బరువు తక్కువగా ఉన్న కేటగిరీలో సాధారణ స్థితి లో ఉన్నవారు 71,539 మంది, మధ్యస్థంగా ఉన్న వారు 2,906 మంది, తీవ్రత ఉన్నవారు 496 మంది ఉన్నట్లు తెలిపారు. జగనన్న భూ రక్షా, భూ హక్కు పథకం కింద ఫేజ్ -2 రీ సర్వే పనులను ప్రారంభించిన అక్టోబర్ 15 నాటికి పట్టాలు పంపిణీ పూర్తి చేసి, కనీసం ఒక గ్రామంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టవలసి ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగనన్న కాలనీల్లో చేపడుతున్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసే విధానంలో కన్వర్షన్‌లో పెండింగ్ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న ఇళ్లకు సంబంధించి స్టేజ్‌కు అనుగుణంగా నిధుల విడుదల జరుగుతున్న దృష్ట్యా గహ లబ్ధిదారులకు చెల్లింపులు జరుగుతున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపడుతున్న అమత్ సరోవర్ కింద కేంద్ర బందం తనిఖీ చేసే క్రమంలో జిల్లాలో 10 బందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించామని, శుక్రవారం నాటికి పూర్తి సంసిద్ధంగా ఉంటామని కలెక్టర్ మాధవీలత తెలిపారు. ఈ సమావేశంలో జెసి ఎన్.తేజ్ భరత్, ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, డ్వామా పీడీ జిఎస్ రామ్ గోపాల్, డిహెచ్ఒ జి.పరశురామ్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు..

తాళ్లపూడి : చెంతనే అఖండ గోదావరి ఉన్నప్పటికీ శుద్ధిచేసిన తాగునీటి కోసం అలవాటుపడ్డ మండల ప్రజానీకం గురువారం చుక్క నీటి కోసం ఇక్కట్లు గురయ్యారు. ఒక్కొక్కసారి ఉదయం పూట నీరు రాకుండా ఏదో సమయంలో తాగునీరు సరఫరా జరిగేది. గురువారం మాత్రం ఉదయం నుండి రాత్రి వరకు ఒక్క నీటి చుక్క కూడా అధికారులు ప్రజలకు అందించలేకపోయారు. ప్రక్కిలంక గ్రామంలో గల భారీ నీటి సరఫరా ట్యాంక్ నుంచి అన్ని గ్రామాల ప్రజలకు శుద్ధిచేసిన తాగునీరు సరఫరా జరిగేది. నీటి సరఫరా జరిగే మోటారు కాలిపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు.

కార్టూన్ 'నిజం'



పొగాకు కొనుగోళ్లలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు

మార్కెట్లో పొగాకుకు మంచి డిమాండ్

ప్రజాశక్తి-గోపాలపురం

అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు మంచి డిమాండ్ ఉండడంతో అధిక ధర లభిస్తుందని గోపాలపురం టుబాకో బోర్డ్ వేలం నిర్వహణ అధికారి అమాల్ డి.శామ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు మంచి డిమాండ్ ఉండడంతో పొగాకు కొనేందుకు కొనుగోలు కంపెనీలు గతం కంటే పోటీ పడడంతో అత్యధిక ధర కూడా లభిస్తుందన్నారు. ఈ ఏడాది పొగాకు కొనుగోళ్ళ ప్రారంభంలో మంచి పొగాకు అత్యధిక ధర రూ.210తో ప్రారంభమైనట్టు తెలిపారు. గురువారం మంచి పొగాకు అత్యధిక ధర 250 లభించినట్లు తెలిపారు. 649 బేళ్ళు తీసుకురాగా 607 కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాదికి గోపాలపురం బోర్డుకు 9.9 మిలియన్ కేజీలు పొగాకు కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటికీ 4 మిలియన్స్ కేజీలు పొగాకు కొనుగోళ్ళు చేసినట్లు తెలిపారు. 5.9 మిలియన్ కేజీలు కొనుగోలు చేయాలన్నారు.

ఘనంగా రంగారావు పుట్టినరోజు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మాజీ కార్పొరేటర్, ప్రముఖ వ్యాపారవేత్త మాటూరి రంగారావు పుట్టినరోజు వేడుకలు గురువారం పేద విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక 22వ డివిజన్‌లోని వైశ్య సేవా సదనంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, 22వ డివిజన్ తెలుగుదేశం పార్టీ బందం సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. అనంతరం పేద విద్యార్థినులకు రంగారావు, వారి సతీమణి మాటూరి మంగతాయారు, కుమారుడు మాటూరి సిద్ధార్థ, కుమార్తె షీలా కక్కిరాల, కోడలు మాటూరి సౌమ్య భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నమూరి రాంబాబు, బాలనాగు బలేష్‌గుప్తా, గ్రంధి వెంకటేశ్వరరావు, గ్రంధి లక్ష్మీ వసంతకుమారి, వ్యాపారవేత్తలు సోమరాజు, మండవిల్లి రాజా, బలభద్ర రాజా, తమ్మన గోపాలకష్ణ, శెట్టి జగదీష్, మద్ది నారాయణరావు, నాళం బాబ్జి, పెదమల్లు బదరీ, కోరుకొండ రామ్‌ప్రసాద్, గ్రంధి రాజా, కొత్త రాజేష్, గుప్తా, మురళి, పింకేష్, బ్రింగుమళ్ళ నారాయణరావు, పూర్ణ పాల్గొన్నారు.

హమాలీల నిరసన

ప్రజాశక్తి-చాగల్లు

మద్యం కంపెనీల అసోసియేషన్‌కు చెందిన కామేశ్వరరావు హమాలీల సంఘం గౌరవాధ్యక్షుడు కె.ఉమామహేశ్వర రావు పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర హమాలీల సంఘం పిలుపు మేరకు గురువారం చాగల్లు ఎపిబిసిఎల్ ఐఎంఎఫ్ఎల్ డిఫో సిబ్బంది నిరసన తెలిపారు. డిపోలో ఎగుమతి దిగుమతి పనులను నిలిపి వేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నాగేశ్వరావు, డి.వెంకటేశ్వరరావు, బి.రమేష్ తదితరులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జన్‌భాగిదారీ

ప్రజాశక్తి-పెరవలి,

మండలంలోని కాకరపర్రు సెక్టార్ సూపర్‌వైజర్ సిహెచ్.లక్ష్మి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనభాగీదారీ కార్యక్రమం గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. గ్రామంలో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ టి.ఎస్తేరు, కట్టుంగ శ్రీదుర్గ, టి.దుర్గ, కె.బేబీకుమారి, బి.వెంకటలక్ష్మి, కె.రమాచంద్రావతి, కె.నాగలక్ష్మి దుర్గ తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు. చాగల్లులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఎంపిటిసి ఉన్నమట్ల విజయ, వార్డు మెంబరు జరీనా భాను పాల్గొన్నారు.

ఎస్‌విఆర్‌కె విద్యార్థినికి పురస్కారం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు శ్రీ వెలగపూడి రామకష్ణ (ఎస్‌విఆర్‌కె) ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బొత్సా వాసంతి కొవ్వూరు నియోజవర్గంలో సిఇసి గ్రూపులో టాపర్‌గా నిలిచింది. పావనికి కొవ్వూరులో జరిగిన జగనన్న ఆణిముత్యం కార్యక్రమంలో భాగంగా రూ.15000 చెక్‌ను గురువారం రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత అందజేశారని ప్రిన్సిపల్ కెపి.పావని తెలిపారు. ఈ సందర్భంగా టాపర్‌గా నిలిచిన విద్యార్థిని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

పెండింగ్ వేతనాల కోసం అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, కొవ్వూరు

మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన గురువారం స్థానిక ఎస్‌కెఆర్ మహిళా కళాశాల వద్ద గల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజమహేంద్రవరం ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కె.శారద, సునీత మాట్లాడారు. మూడు నెలలుగా అంగన్‌వాడీలకు వేతనాలు ఇవ్వలేదని, వేతనాలు లేకుండా ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీ ఇవ్వాలని, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ అధికార వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోశాధికారి రామలక్ష్మి, సభ్యులు మరియమ్మ, సత్యనారాయణమ్మ, పాల్గొన్నారు. కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రాజెక్టు అధ్యక్షరాలు సిహెచ్‌టివి.పుష్ప, వి.శ్రీదేవి కోశాధికారి సెక్టారు లీడర్స్ బి.వి.పద్మజు సిహెచ్.భవాని, డి.అమరావతి, పి.విజయకుమారి, బి.మహాలక్ష్మి పి.భాస్కరంటి, జ్యోతి వై.మధురవల్లి తదితరుల నాయకత్వంలో సభ్యులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

కొవ్వూరులో..

పేదలంతా సంతోషంగా ఉండాలనేదే లక్ష్యం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రాష్ట్రంలోని ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సుపరిపాలన అందిస్తున్నారని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కొవ్వూరు టౌన్‌లో 7వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆమె విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. పేదరిక నిర్మూలనకు నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతిఒక్కరూ హర్షిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే.. ఈ ప్రభుత్వంలో తమకు 100 శాతం మేలు చేకూరిందని ప్రజలు చెప్పడం సంతోషాన్ని కలిగించిందన్నారు. తమ ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వర్గాలు, ఉద్యోగస్తుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి మంత్రి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

వాటర్ ట్యాంక్ రోడ్డులో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా రోడ్డు పక్కన పడి ఉండడం చూసి వెంటనే మంత్రి స్పందించారు. తక్షణమే సహాయ చర్యలకు ఆదేశించారు. పోలీసులు, అధికారులు అతడిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. మతుడు కొవ్వూరు ఐదో వార్డు శివాలయం వీధిలోని రాజుగా నిర్ధారించారు.

27న డేటా ఎనలిటిక్స్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-రాజానగరం

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్ట్రిక్స్ సహకారంతో నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 27న డేటా ఎనలిటిక్స్ నేషనల్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీ విసి కార్యాలయంలో విసి కె.పద్మరాజు నేషనల్ వర్క్ షాప్ బ్రోచర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న యూనివర్సిటీ సెమినార్ హాల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నేషనల్ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ కె.హిమబిందు, జె.ఎన్.టి.యు.కె. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.హెచ్.ఎం.కష్ణప్రసాద్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ కాకినాడ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.కమలకుమారి, నన్నయ యూనివర్సిటీ ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డాక్టర్ వి.పెర్సిస్ ఎనలిటిక్స్ గురించి తెలియజేస్తారని అన్నారు. ఈ వర్క్ షాప్ కు కోఆర్డినేటర్ గా యూనివర్సిటీ హయర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఆచార్య కె.రమణేశ్వరి, కన్వీనర్‌గా ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కో కన్వీనర్స్‌గా ఎ.ఎం.శిరీషా, డి.దాసు ఉంటారన్నారు.

చెక్కు అందిస్తున్న సభ్యులు

'బంగారు కొండ'కు మానవత సంస్థ సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

వయసుకు తగ్గ బరువు లేని చిన్నారులలో శక్తిని పెంపొందించేందుకు దాతల సహకారంతో అమలు చేస్తున్న బంగారు కొండ కార్యక్రమానికి మానవత శాఖ రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. తాళ్లపూడి మండల మానవతా శాఖ అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ వెంకటరమణ ఈ ఆర్థిక సహాయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మమ్మీకి అందజేశారు. ఈ సందర్భంగా మానవత సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్, ప్రత్యేకాధికారుల ప్రోత్సాహంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్టు తెలిపారు. ఎంపిడిఒ వెంకటరమణ మాట్లాడుతూ చిన్నారులకు సంపూర్ణమైన ఆహారాన్ని అందించడానికి మానవత సంస్థ చేస్తున్న సేవ అమోఘమని అన్నారు. ఐసిడిఎస్ అధికారి మమ్మీ మాట్లాడుతూ బంగారు కొండ కార్యక్రమంలో భాగంగా చిన్నారులను మానవత సంస్థ దత్తత తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన చంద్ర ధర గుప్త, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

నాటికలతో సమాజం ప్రభావితం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాటికలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు దంటు భాస్కరరావు అన్నారు. కాకినాడ యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్లో కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం టిజి.రామనాథం కళా ప్రాంగణాన్ని దంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యంగ్మెన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పివి రావు, ప్రధాన కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, ఇంకా నాయకులు క్లబ్ సి.స్టాలిన్, కాకినాడ సీపోర్ట్ సిఇఒ మెర్ల మురళీధర్, నాగిరెడ్డి సతీష్, మార్ని జానకిరామ్చౌదరి, చింతపల్లి సుబ్బారావు, కె.కృష్ణారావు, ఎన్ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నాటక రంగంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న కాకినాడ నగరంలో నాటక ప్రదర్శన నాటక ప్రదర్శనలు నిర్వహించడం ఆనందకరమని దంటు పేర్కొన్నారు. మొదట ప్రదర్శనగా విశాఖ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత' అనే నాటికను ప్రదర్శించారు. పిటి మాధవ్ రచన చేయగా వలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వం వహించారు. వివాహేతర సంబంధాల వల్ల కుటుంబ వ్యవస్థ ఎలా నాశనం అవుతుందో ఈ నాటకంలో చూపారు. అనంతరం నటుడు దర్శక ప్రయోక్త వైఎస్.కృష్ణేశ్వరావు ఘనంగా సత్కరించారు. రెండో ప్రదర్శనగా పోతూరు నిడుబ్రోలు వారి రసరూచి ఆధ్వర్యంలో 'కాపలా' అనే నాటికను ప్రదర్శించారు. దీనికి ఎల్లాప్రగడ భాస్కరరావు రచన చేయగా జివి మనోహర్ మూల కథను అందించారు. వైఎస్.కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. సమాజంలో ఎంతో ఉన్నతమైన వ్యక్తులు కూడా కొన్ని అనివార్య పరిస్థితుల్లో తప్పులు చేస్తూ ఉంటారు. వ్యక్తులకు వ్యవస్థలకు ఎంతటి కాపలా ఏర్పాటుచేసిన నేరాలు జరుగుతూనే ఉన్నాయనే ఇతివృత్తంతో ఈ నాటిక సాగింది.

విశ్వమా నీ ఖరీదు ఎంత? నాటికలో సన్నివేశం

కాపలా నాటికలో ఓ సన్నివేశం

నేరాలు ఘోరాలు

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-రాజానగరం

ఏడేళ్ల బాలికపై ఒక కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాజానగరం జాతీయ రహదారి పక్కన కాలనీలో దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. తల్లిదండ్రులు పనిలోకి వెళ్లడంతో వీరిద్దరూ ఇంటి బయట ఆడుకుంటున్నారు. వీరి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న పేక్ మీరావలీ గురువారం రాత్రి ఆడుకుంటున్న అక్కచెల్లెళ్లకు అన్నం పెడతానని ఇంటికి తీసుకుని వెళ్లాడు. అక్కపై అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆమె భయపడి పారిపోయింది. వెంటనే ఏడేళ్ల చెల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారికి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేక్ మీరావలిది ద్వారపూడి గ్రామం. అతడికి ఇద్దరు పిల్లలు, భార్య స్థానిక సచివాలయంలో వాలంటీర్గా పని చేస్తోంది స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

800 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

రాజమహేంద్రవరం : కొవ్వూరు మండలం కాపవరంలో 800 కేజీల పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో చౌక బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ తనిఖీల్లో కార్యాయం ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ పోలకుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

రామచంద్రపురం : రామచంద్రపురం పట్టణంలో జరిగిన దొంగతనం కేసులు ఛేదించారు. మాచవరం గ్రామానికి చెందిన నల్లమిల్లి దారా రెడ్డి అనే వ్యక్తి బ్యాంకు నుంచి డ్రా చేసుకున్న నగదును దొంగలు అపహరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు సిఐ దుర్గారావు ఆధ్వర్యంలో దొంగలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి టిఎస్ ఆర్కె ప్రసాద్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ చెందిన ముఖేష్ కుమార్, రోహిత్ కుమార్ దొంగతనానికి పాల్పడి దారా రెడ్డి బండి డిక్కీలో ఉంచిన 3.55 లక్షలు నగదు అపహరించారని తెలిపారు. సిసి కెమెరాలు ఆధారంగా వేగంగా నిందితుల్ని అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. నిందితులు తాపేశ్వరం వద్ద ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. గురువారం పసలపూడి వద్ద పోలీసు తనిఖీలు నిర్వహిస్తుండగా వీరిని గుర్తించి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.

పంట కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

సామర్లకోట రూరల్ : సామర్లకోట మండలం వికె.రాయపురం - మాధవపట్నం వెళ్లే కెనాల్రోడ్డులోని పంటకాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మహిళ వయస్సు 55 ఏళ్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతురాలి శరీరంపై నీలం రంగు జాకెట్టు, నలుపు, గులాబీ రంగు గల చీర ఉన్నాయి. ఘటనా స్థలాన్ని సామర్లకోట ఎస్ఐలు విక్రాంత్ గోపాలకృష్ణ, తోట సునీత పరిశీలించారు. తెలిసిన వారు 9440796568, 7013004400 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సారా బట్టీలపై దాడి

పెద్దాపురం : దివిలి గ్రామంలోని సారా బట్టీలపై గురువారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు లీటర్ల సారాతో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రప్రసాద్ తెలిపారు. అనంతరం దివిలి గ్రామంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో ప్రజలకు సారా అనర్ధాలపై అవగాహన కల్పించామన్నారు.

మత్స్యకారుడు గల్లంతు

యు.కొత్తపల్లి : అమీనాబాద్ హార్బర్ నుంచి గురువారం ఉదయం వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతయ్యాడని స్థానిక మత్స్యకారులు తెలిపారు. గంటి ప్రభుదాసు బోట్లో నలుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో బోట్ ప్రమాదానికి గురైంది. ముగ్గురు మత్స్యకారులు సురక్షితంగా రాగా ఎజ్జల పార్వతి రావు(60) గల్లంతయ్యాడు తెలిపారు. తోటి మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

యానాం : స్థానిక జిఎంసి బాలయోగి వారధి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైనట్లు ఎస్ఐ శివ నూకరాజు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి చామనచాయ రంగులో ఉన్నాడని తెలిపారు. తెలుపు రంగు చొక్కా ధరించాడని, ఐదున్నర అడుగుల ఎత్తు ఉంటాడని మతదేహాన్ని జిజిహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. సన్ స్ట్రోక్ కారణంగా మతి చెందినట్లు గుర్తించారు. వివరాలు తెలిస్తే యానాం పోలీస్ స్టేషన్ 0884 2321233 నెంబర్ కి సమాచారం అందించాలన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక : సిఐ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిగ్నల్ వ్యవస్థను రూపొందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని తుని పట్టణ సిఐ ఎం.నాగ దుర్గారావు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 14న 'తుని పట్టణంలో కానరాని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాదరాజుతో మున్సిపాలిటీ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగ దుర్గారావు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే తుని మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్డుపై వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న వారిని ఖాళీ చేయించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నామని అన్నారు. గొల్ల అప్పారావు సెంటర్, రామా టాకీస్ మార్కెట్ యార్డ్ సెంటర్ రామా టాకీ సెంటర్ వద్ద పోలీసులతో ట్రాఫిక్ను క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్రాజు మాట్లాడుతూ ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తున్న ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై సోషల్ మీడియాలో కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నాగదుర్గారావు హెచ్చరించారు.

యానాం వార్తలు

దరఖాస్తు పత్రాలు అందిస్తున్న ఆర్ఎం

రాయితీ యంత్రాల కొనుగోలు కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని రైతులందరికి రాయితీపై వ్యవసాయ యంత్రాలు కొనుగోలుకు ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గణేషన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్ఎం మునిస్వామి రైతులకు దరఖాస్తులు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్, పవర్ టిల్లర్, వరి ఊడ్పు యంత్రం, రోటోవేటర్, డ్రోన్, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ ద్వారా పనిచేసే యంత్రాలు వంటివి రాయితీపై కొనుగోలు చేసుకోవచ్చునన్నారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తిచేసిన దరఖాస్తును కార్యాలయంలో అందజేయాలన్నారు. https://agrimachinery.nic.in వెబ్సైట్ను సంప్రదించాలన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

క్రికెట్ టోర్నీ విజేత సి సోల్జర్స్

కొల్లు వర్మ, రేవు భయ్యా చౌదరి జ్ఞాపకార్థం బి10 మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతగా సి సోల్జర్స్ జట్టు నిలిచింది. మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు జరిగాయి. నిర్వాహకులు కె.రోహిత్, సురేష్, నిఖిల్, దత్తు, సాయి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నీలో 14 జట్లు పోటీపడ్డాయన్నారు. కెవిఆర్ కనకాలపేట జట్టు, సి సోల్జర్స్ మధ్య ఫైనల్ జరిగింది. సి సోల్జర్స్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఎస్ఐ శేరు నూకరాజు, ఎవిపిని కమిటి ప్రకాశ్, సావిత్రి నగర్ యువత అధ్యక్షులు మల్లాడి రాజు చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీ అందించారు.

రాణి ఝాన్సీలక్ష్మీబాయికి నివాళి

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని గురువారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఆర్ఎం మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ డ్రిజ్ గోయల్, సిఐ షణ్ముగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్కల అరుణకుమార్, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిఎస్ రాజీవ్ వర్మ పర్యటన

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ శుక్రవారం యానాంలో పర్యటించనున్నారు. సిఎస్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధికారులతో సమావేశమై ఏర్పాట్లు చేశారు. యానాంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించనున్నారు.

ఆదిత్య యూత్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూత్ రెడ్ క్రాస్ యూనిట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 268 మంది విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్రెడ్డికి యూత్ రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ ప్యాకల్టీ కోఆర్డినేటర్ పి.శివకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయొచ్చన్నారు.

నీట్లో సత్తా చాటిన ప్రసన్న

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెద్దబ్రహ్మదేవం గ్రామానికి చెందిన తాడాల ప్రసన్న లక్ష్మి సత్య నీట్లో సత్తా చాటింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 12,255వ ర్యాంక్, లోకల్ కేటగిరీలో 1,419 ర్యాంక్ సాధించింది. 720 మార్కులకు 634 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలో మంచి ర్యాంక్ సాధించినప్పటికీ మరింత పట్టుదలతో చదివి మెరుగైన ర్యాంక్ సాధించి ఆత్మత్మ కళాశాలలో చేరుటకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని సత్య తెలిపింది. సత్య తండ్రి వీరరాఘవ సత్యనారాయణ ప్రయివేట్ ఉద్యోగి కాగా తల్లి వెంకటలక్ష్మి గృహిణి. తల్లిదండ్రులు, బాబాయ్ సత్తిరాజు ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించానని ఆమె తెలిపింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గహనిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, జాతీయ ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ, పెద్దబ్రహ్మదేవం వార్డ్ సభ్యురాలు తోటకూర దుర్గా లక్ష్మి తదితరులు అభినందించారు.

శ్రమజీవికి దన్నుగా శ్రీశ్రీ సాహిత్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

శ్రీశ్రీ సాహిత్యం శ్రమజీవికి వెన్నుదన్నుగా నిలిచిందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు అన్నారు. సాహితీ స్రవంతి, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో స్థానిక యానపు సూర్యారావు భవనంలో గురువారం ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన శ్రీశ్రీ 40వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. శ్రమజీవులకు అండగా తెలుగు సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. ఆయన యువ కవులకు మార్గ నిర్దేశకులయ్యా రన్నారు. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సభలో దారపురెడ్డి కృష్ణ, మండిన సత్తిబాబు, దారపు రెడ్డి సత్యనారాయణ, సిరపరపు శ్రీనివాస్, నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యువగళంలో పాల్గొన్న జ్యోతుల నవీన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కోస్తా ఆంధ్రలోకి ప్రవేశించింది. ఇప్పటికే 124, రోజులు, 44, నియోజకవర్గాలు, 108, మండలాలు, 943, గ్రామాలు, సుమారు 1600 కిలోమీటర్లు పూర్తిచేసుకుందని ఆయన తెలిపారు. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిఇఒకు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమైనా నేటికీ చాలా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, విద్యా కానుక కిట్లు ఇంకా అందలేదన్నారు. కావున అన్ని పాఠశాలలకు విద్యా కానుక కిట్లు అందించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రయివేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ అమ్మకాలు చేయకూడదన్నారు. కాని ఇవి ఎక్కడా అమలు కావట్లేదన్నారు. తమ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే ఇలాంటి పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్, నగర ఉపాధ్యక్షుడు సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిర్ణీత గడువులో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

రెవెన్యూ సేవలు, ప్రజా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశంలో ఆర్డిఒ ఎస్ఎవి.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజన్కు సంబంధించిన వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియ డివిజన్లో మొదటి దశలో 113 గ్రామాల్లో పూర్తి అయ్యిందన్నారు. రెండవ దశ రీసర్వే అన్ని చర్యలు తీసుకో వాలన్నారు. ముఖ్యంగా జగనన్న చెబుదాం స్పందన ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చే దరఖాస్తులపై నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ ఎడిబి రోడ్డు విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. రైతాంగానికి అవసరమైన కౌలు హక్కు పత్రాలు సిద్ధం చేయాలన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు, కోర్టు కేసులు తదితర రెవెన్యూ అంశాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుక వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, డిటిలు, రీస్వే డిప్యూటీ తహశీ ల్దార్లు, మండల సర్వేయర్లు, పరిపాలనాధికారి జి.వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఒ

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి కుటుంబంలో వృద్ధులను ఆదరించటం ద్వారా సమాజ గౌరవాన్ని నిలపాలని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రీ శక్తి భవనంలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. వృద్ధుల సంక్షేమాన్ని వేధింపుల నివారణను ఐక్యరాజ్య సమితి ప్రణాళికలో చేర్చిందన్నారు. భారతదేశంలో 16 సంవత్సరాలుగా, రాష్ట్రంలో 12 సంవత్సరాలుగా ఈ అవగాహన దినోత్సవ సదస్సుల నిర్వహిస్తున్నా న్నారు. ఈ సదస్సులో ఎం.భాస్కరరావు, కె.సుధాకర్, బి.శ్యామల, పి.సూర్యనారాయణ, ఐ.సాగర్, బి.సుజాత, ఎస్.మాధవి, జి.సూర్యకుమారి, ఎం.పద్మ తులసి, ఐవి.రమణమ్మ డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న సూర్యనారాయణమూర్తి

పైపులైనుతో పుష్కలంగా తాగునీరు

తాళ్లరేవు : ప్రతి కుటుంబానికి పుష్కలంగా తాగునీరు అందించడానికి మండల పరిషత్తు, పంచాయతీ నిధులతో పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపిపి రాయుడు సునీత అన్నారు. కోరంగి పంచాయతీ పిల్లంకలో ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన వాటర్ ట్యాంకుకు, పైపులైన్ పనులకు ఎంపిపి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నుంచి రూ. 15 లక్షలు, కోరంగి గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంఘం నుంచి రూ.8 లక్షల నిధులతో బోడ్డు చిన్న వెంకటాయపాలెం నుంచి చెరువు వద్ద నుంచి బైపాస్ మీదుగా పైపులైన్ నిర్మాణం చేస్తున్నట్లు ఆర్డబ్ల్యుఎస్ ఎ.ఈ. ఈ. మారుతి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపిటిసి సభ్యులు పోసియ్య, రత్నకుమారి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, గ్రామ కమిటీ కన్వీనర్ మల్లాడి శ్రీనివాస్, కోరంగి ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి, పెయ్యల శ్రీనివాస్, బి.కాటయ్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పనులపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్మార్ట్ సిటీలో నిలిచిపోయిన పనులను సకాలంలో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు దృష్టి పెట్టాలని కాకినాడ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సూచించారు. గురువారం కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పాఠశాలలు, రోడ్లు, కెఎంసి భవనం, కన్వెన్షన్ స్టేడియం, గోదావరి పైన్ఆర్ట్స్ సెంటర్, స్కేటింగ్ రింగ్, జిమ్ల పనుల పురోగతికి సంబంధించి ఆరా తీశారు. వాటిపై దృష్టి పెట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - గండేపల్లి

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని యల్లమిల్లిలో ఉన్న జెట్టి గ్రానైట్స్ అధినేత శివకుమార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తునికి చెందిన మదర్ బ్లెడ్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.శివ సప్తగిరి సిబ్బంది కలిసి దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు రక్తం ఎక్కువగా అవసరం అవుతుందన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఒకరు రక్తం దానం చేయడం వల్ల ఇద్దరు ముగ్గురు ప్రాణాలు కాపాడొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ సుమారు 30 మంది నుంచి రక్తాన్ని సేకరించామన్నారు. ఆపదలో ఉన్నవారికి దీన్ని అందిస్తామన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కరప

గురజనాపల్లి ఎస్పిపి జడ్పిపి హై స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు సోషల్ మాష్టారు ఎం.సాయిమోహన్ గురువారం పంపిణీ చేశారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ మెటీరియల్ ఐ.ప్రసాదరావు తయారు చేసిన సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని తెలిపారు. వివి రమణమూర్తి మాష్టారు మాట్లాడుతూ ప్రతి ఏడూ రెండు విడతలుగా సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ ను అందిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు 58వ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు ఉపాధ్యాయులు తెలిపారు.

దావా సమను
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. No. 77/2022
Between:
నిమ్మల లక్ష్మీనారాయణ, వగైరాలు -వాద్దు
మరియు
1. నిమ్మల రామారావు
2. నిమ్మల రామకృష్ణ -ప్రతివాద్దు
D-1: నిమ్మల రామారావు, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు 85 సం॥లు, పురుషుడు, డో.నెం. 1-164, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.
D-2: నిమ్మల రామకృష్ణ, S/o. రామారావు, వయస్సు 66 సం॥లు, పురుషుడు, డో.నెం. 1-167, Retd. Teacher, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.
పై నెంబరు దావాలో మీకు ఎన్ని ప్రయత్నములు చేసినా సమను జారీ కానందున పత్రికా ప్రకటన ద్వారా సదరు దావా వాయిదా తేది. 23-6-2023న కోర్టు వారి సమక్షమున హాజరు కావలెను. తప్పిన యెడల ఎక్స్పార్టీగా పరిగణించి తీర్మానించబడును.
వాయిదా తేది: 23-06-2023
కె.వి.వి.సత్యనారాయణమూర్తి
వాద్దు తరపు అడ్వకేట్, తణుకు
తణుకు
ది. 06-6-23 సెల్: 9866601924

NOTICE
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
O.S. 170/2010; F.D.P. 10/2019
Between:
Nagavarapu Veera Raghavamma @ Vijaya, W/o. Surya Dakshina Murthy, Aged 52 Years, D.No. 21-1-7, Salipeta, Kakinada. ...Petitioner / Plaintiff
and
1) Mummidi Suryanarayana (Died) and 21 Others ...Respondents / Defendants
To,
8) Koppireddi Venkata Rao, S/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
10) Chintam Kanthamma, W/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
11) Ryali Satyanarayana, S/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
12) Padala Nagamani, W/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
13) Kadali Vaikunta Rao, S/o. Not Known Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
14) Kadali Ramalakshmi, W/o. Vaikunta Rao Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
15) Gajavilli Gangadhara Rao, S/o. Not Known Aged 62 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
16) Gajavilli Subba Lakshmi, W/o. Not Known Aged 54 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
17) Mirthipati Yogeswara Devi, W/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
18) Malisetti Satya Kumar, S/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
19) Gollapalli Venkata Rao, S/o. Not Known Aged 53 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
20) Akinapalli Nagamani, W/o. Not Known Aged 44 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
Please take Notice that the Petitioner / Plaintiff has filed the above F.D.P. No. 10 of 2019 in O.S. No. 170 of 2010 for partition of the suit schedule properties and other relief's in O.S. No. 170 of 2010 and the same is coming for your appearance on 20-06-2023. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on 20-06-2023 at 10-30 am failing which the matter will be decided in your absence.
(By the order of the Court)
N.V. HAYAGRIVA RAO
Kakinada. Advocate, D.No. 21-1-7
Dt: 15-06-2023 Salipeta, KAKINADA

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION
Tenders invited from contractors for NIT No.40/2023-24, Dt:15-06-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 1 work Est. Cost varies from Rs.38.00 Lakhs. Last date for receipt of tender Dt:27-06-2023 upto 4:00 PM
Note: For Further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- V.LAKSHMANA REDDY, Executive Engineer, APEWIDC, Kakinada

బహిరంగ ప్రకటన
నా క్లయింట్లు అయిన ఓరుగంటి @ వంగవేటి సింధుజ, భర్త: వెంకట సుధీర్, వయస్సు:30 సం॥లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి మరియు వంగవేటి వెంకట సుధీర్, తండ్రి: నాగేశ్వర రావు, వయస్సు:36 సం॥లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, ఇరువురి నివాసం:ఇంటి.నెం.5-8,నరేంద్రపురం గ్రామం & మండలం,తూర్పుగోదావరి జిల్లా. సూచనల మేరకు పబ్లిక్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దస్తావేజుల నెం.10720/2007, తేది:18-08-2007, నాకు క్లయింటైన శ్రీ J.V.S.S.N దేవ గోపాల్, తండ్రి: లేటు సూర్య నారాయణ మూర్తి, వయస్సు: 40 సం॥లు, వృత్తి: సర్వీస్, నివాసం: ఇంటి.నెం: 1-156/2, చందా నగర్, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వారి ఉంది తండ్రి అయిన శ్రీ లేటు సూర్య మోహన రావు, వయస్సు: సుమారు 52 సం., వృత్తి: గృహిణి, నివాసం: H.No.2-35, మల్లవరం గ్రామం, కపిలేశ్వరపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా ఈ దిగువ షెడ్యూల్ లోని స్థిరాస్తి క్రయం పొందినారు. సదరు స్థిరాస్తిని సదరు ఫైల్ డాక్యుమెంట్ ద్వారా ...
[illegible]
దస్తావేజులకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినట్టు ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన అడ్రస్కు తెలియజేయవలెను.
షెడ్యూల్ ఆస్తి
తూర్పుగోదావరి జిల్లా, ...
ఎన్.శ్రీరామ, అడ్వకేట్,
డోర్ నెం.1-70, చిన్నకోట, పొడగట్లపల్లి, రావులపాలెం-533238
ఈస్ట్గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9440020041.